ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

# ఇయ్యాలి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

గురువారం, జులై 23, 2026







రేవంత్ రెడ్డి సెటైర్ల ధమాకా.. కేటీఆర్ దావత్, హరీష్‌కి పంచ్ పక్కా..! 2



నీట్ పేపర్ లీక్ హంగామా.. పార్లమెంట్ రేపటికి పోస్ట్ పోన్ ! 2



ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డ్రామా.. వైరల్ లెటర్ ఫేక్ అని పీఐబీ హంగామా! 2



వీడు మగడ్రా బుజ్జీ.. ఒకే పందిర్ల ముగ్గురు అక్కాచెల్లెళ్లతో పెళ్లి...! 3














ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/
జనరల్ న్యూస్
గురువారం, జూలై 23, 2026


# నాలుగో రోజూ తప్పని నష్టాలు.. సెన్సెక్స్ 364 పాయింట్లు డౌన్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 23:** అమెరికా-ఇరాన్ మధ్య తాజా ఉద్రిక్తతలతో అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు పెరగడం భారత స్టాక్ మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపింది. దీంతో దేశీయ సూచీలు వరుసగా నాలుగో రోజూ నష్టాల్లో ముగిశాయి. ఇయ్యాల గురువారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 364 పాయింట్లు పడిపోయి 76,391.39 వద్ద ముగిసింది. నిఫ్టీ 127 పాయింట్లు కోల్పోయి 23,869.60 వద్ద స్థిరపడింది. నిఫ్టీ-50 సూచీలో ఎస్‌బీఐ లైఫ్, బజాజ్ ఆటో, ఎంఅండ్ఎం, టీసీఎస్, టాటా కన్స్యూమర్స్ షేర్లు లాభపడ్డాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, నెస్లే ఇండియా, శ్రీరామ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్ షేర్లు నష్టపోయిన వాటిలో ఉన్నాయి.

బ్యాంకింగ్, రియాల్టీ, చమురు సంబంధిత షేర్లలో అమ్మకాల ఒత్తిడి ఎక్కువగా కనిపించింది. నిఫ్టీ రియాల్టీ సూచీ 1.81 శాతం క్షీణించగా, పీఎస్‌యూ బ్యాంక్ సూచీ 1 శాతం, నిఫ్టీ బ్యాంక్ 0.94 శాతం చొప్పున పడిపోయాయి.





## డీజీపీ ఆఫీస్‌లా కానిస్టేబుల్ సూసైడ్..

### డైరీ చూస్తే డీప్‌గా గుండెకు రైడ్..!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 23:**
డీజీపీ ఆఫీస్‌లా నైట్ డ్యూటీ చేసిన కానిస్టేబుల్ స్వామి, పొద్దుగాన్నే వాష్‌రూమ్‌కి పోయి తన గన్‌తో కాల్చుకుని స్పాట్‌లోనే ఖతం అయిపోయాడు. గన్ సౌండ్ విని జనాలు ఊరికిపోయేసరికి రక్తం మడుగులా సీన్ ఘోరంగా ఉంది. ఫ్యామిలీ పంచాయితీలు, మెంటల్ ప్రెషర్ వల్లే ఈ స్టెప్ తీస్తున్నాడని టాక్. పోలీసులకి ఆయన పర్సనల్ డైరీ దొరికింది.. అందులో "నేను పోయినా పర్లేదు, దెయ్యమై ఐనా నా భార్యా పిల్లలకి అండగా ఉంటా.. వాళ్లని ఏమీ అనకండి" అని రాసి ఉన్న లెటర్ చూసి సదర్ సీన్ మొత్తం సెంటిమెంట్‌తో పైసా వసూల్ లొకేషన్‌లా మారి పోయింది. బాడీని దావాఖానాకి పంపి, సీఐడీ లెవల్లో అసలు మ్యాటర్ ఏంటో పోలీసులు ఆరా తీస్తున్నారు!



## రేపు సీజేపీ ధర్నా ధమాకా.. కేంద్రం మాటలు బిస్కెట్.. పక్కా నో కాంప్రమైజ్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 23:**
"పేపర్ లీక్‌పై కేంద్రం ఇచ్చే లెక్చర్లు, బిల్డప్‌లు అన్నీ ఒట్టి కాలయాపనే భాయ్" అని కాక్రోచ్ జనతా పార్టీ ఫైర్ అయిపోయింది. "విద్యార్థుల ఫ్యూచర్‌తో ఆడుకుంటే ఊరుకునేదే లేదు.. వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు" అని రేపు 24న దేశవ్యాప్తంగా భారీ నిరసనలకు పిలుపునిచ్చింది. లీకేజీ బాధ్యులపై గట్టిగా యాక్షన్, డిమాండ్లు నెరవేర్చేదాకా ఆందోళనలు ఆపేది లేదని సీజేపీ గట్టిగా వార్నింగ్ ఇవ్వడంతో.. ఇప్పుడు మొత్తం సీన్ అల్టిమేట్ ఉత్కంఠగా మారింది.




## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డ్రామా..

### వైరల్ లెటర్ ఫేక్ అని పీఐబీ హంగామా!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 23:**
"కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పోస్టుకు రాజీనామా ఇచ్చేసిండు!" అని సోషల్ మీడియాలో ఒక ఫేక్ లెటర్ తెగ హల్ చల్ చేసింది భాయ్. ఇది చూసిన వెంటనే పీఐబీ ఫ్యాక్ట్ చెక్ సీన్‌లోకి ఎంట్రీ ఇచ్చి, "అదంతా వట్టి ఫేక్ మ్యాటర్, మంత్రి సారు ఏ రాజీనామా ఇవ్వలేదు!" అని క్లారిటీ ఇచ్చింది. ఆకతాయిలు చేసిన ఈ చిల్లర ప్రచారాలను ఎవ్వరూ నమ్మరని, ఇలాంటి నకిలీ లేఖలు క్రియేట్ చేసేటోళ్లకి పోలీస్ ట్రీట్‌మెంట్ గ్యారంటీ అని కేంద్ర ప్రభుత్వం గట్టిగానే వార్నింగ్ ఇచ్చింది!



## లవ్లీనాతో మెడల్ పక్కా.. బాక్సింగ్‌లో ఇండియా దెబ్బ కేక..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 23:**
స్కాట్లాండ్‌లోని గ్లాస్గోలో జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్ 2026లో మన ఇండియాకి తొలి పతకం కన్ఫర్మ్ అయిపోయింది భాయ్.. ఉమెన్స్ 75 కేజీల బాక్సింగ్ పరిధి మన లవ్లీనా బోర్గోహైన్‌కి బై దొరికి డైరెక్ట్‌గా సెమీ ఫైనల్స్‌కి ఎంట్రీ ఇచ్చింది. కామన్వెల్త్ రూల్స్ ప్రకారం సెమీస్‌కి పోతే బ్రాంజ్ మెడల్ పక్కా ఫిక్స్.. జులై 31న జరిగే సెమీస్‌లో తువాలు ప్లేయర్‌ని చిత్తు చేస్తే ఇక సిల్వర్ లేదా గోల్డ్ మెడల్ రావడం ఖాయం! ఒలింపిక్స్, వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లలో మెడల్స్ కొట్టిన లవ్లీనా.. ఇప్పుడు గ్లాస్గోలో కూడా తన పంచ్‌తో మెడల్ గ్యారంటీ చేసింది..

## కింగ్ కోటిల ప్రాబ్లమ్స్ లొల్లి..

### జలమండలి మేనేజర్‌కి రామన్ గౌడ్ మార్క్ హెచ్చరిక పక్కా!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , జూలై 23:**
హిమాయత్ నగర్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ కింగ్ కోటి ఏరియాలో పర్యటన చేసిండు..
అక్కడ పబ్లిక్ వచ్చి "డ్రైనేజీ రచ్చ, వాటర్ పరేషాన్లు దారుణంగా ఉన్నాయి" అని చెప్పేసరికి.. వెంటనే జలమండలి మేనేజర్ మునావర్‌ని స్పాట్‌కి పిలిపించి వెంటనే ప్రాబ్లమ్స్ ఖతం పట్టియ్యాలని వార్నింగ్ ఇచ్చిర్రు.
ఈ సీన్‌లో కాంగ్రెస్ సీనియర్ లీడర్లు జి రామన్ గౌడ్, జాకీ, సోహెల్ అంతా కలిసి హంగామా చేసారు!





## గ్లోబరీనా కేటీఆర్‌దా..?

### రేవంత్‌రెడ్డికి పరువునష్టం నోటీసుల ఇస్తా!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 23:**
"గ్లోబరీనా కంపెనీ నా బినామీ అంటావా.. నీ సీఎం పీఠం పైనే పరువునష్టం నోటీసుల ఇస్తా.. అంటూ కేటీఆర్ ప్రెస్‌మీట్‌లో ఫైర్ అయిండు. "ఆ సంస్థ నాదే అయితే మరి నీ కాంగ్రెస్ గవర్నమెంట్ దానితోనే డీల్ ఎందుకు కుదుర్చుకుంది భాయ్.. పగటిపూట కాంగ్రెస్‌తో జై కొడుతూ, రాత్రిపూట బీజేపీతో దోస్తీ చేస్తూ.. కాంగ్రెస్‌కి ఒక మూట, బీజేపీకి రెండు మూటలు ఇస్తున్న రేవంత్ రెడ్డి నాటకాలు ఇక్కడ నడవవు" అని గట్టిగా కౌంటర్ కొట్టిండు!



## యంగ్‌స్టర్స్ వాయిస్ అవసరం ...

### బీజేపీ ఖేల్ ఇక ఖతం!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 23:** "యువత అడిగే క్వశ్చన్లకి ఆన్సర్ చెప్పకుండా, ఉద్యోగాలు అడిగితే లాఠీలు చూపిస్తారా భాయ్.. విద్యార్థుల గొంతు అవసరమైతే బీజేపీ సీట్ ఖాళీ అవ్వడం ఖాయం.. అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీరియస్‌గా వార్నింగ్ ఇచ్చారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులతో ప్రశ్నిస్తే కేసులేయడం కరెక్ట్ కాదని, ప్రజాస్వామ్యంలో ఈ భయపెట్టే నాటకాలు నడవవని, యంగ్‌స్టర్స్ స్వరాన్ని అణచివేస్తే బీజేపీ పొలిటికల్ బిస్కెట్ అయిపోతుందని గట్టిగా లెక్చర్ ఇచ్చిండు!



## డోనాల్డ్ ట్రంప్ వార్ ప్లాన్ పక్కా..

### మాలీలో ఎయిర్‌స్ట్రైక్ ధమాకా!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్ , జూలై 23:**
బయటి దేశాలతో యుద్ధాలు బంద్ పెడతా" అని చెప్పిన ట్రంప్ మామ, ఇప్పుడు రూట్ మార్చి మాలీ దేశం మీద కన్నేసిండు భాయ్.. అక్కడ తిరిగే అల్‌ఖైదా ఉగ్రవాద గ్యాంగ్‌పై వైమానిక దాడులకు స్కెచ్ వేస్తున్నాడని వాషింగ్టన్ పోస్ట్ ఖబర్ బయటపెట్టింది.
ఈ ప్లాన్‌కి ఓకే చెబితే ట్రంప్ సెకండ్ ఇన్నింగ్స్‌లో అమెరికా దాడి చేయడం ఖాయం.. దీంతో వరల్డ్‌లో ఇంకో యుద్ధం స్టార్ట్ అయిపోయినట్లేనని అందరూ పరేషాన్ అవుతున్నరు.



## నీట్ పేపర్ లీక్ హంగామా.. పార్లమెంట్ రేపటికి పోస్ట్‌పోన్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 23:**
"నీట్ పేపర్ లీక్ సీన్ లీకైంది.. దానికి గవర్నమెంటే రెస్పాన్సిబిలిటీ తీసుకోవాలి భాయ్!" అని అఖిలేష్, ఖర్గే అండ్ టీం గట్టిగా హంగామా చేసిరి. "ఎడ్యుకేషన్ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ఇచ్చేదాకా ఏ చర్చా లేదు, గిచ్చా లేదు" అని అడ్డం తిరిగేసరికి లోక్‌సభ, రాజ్యసభలు రేపటికి వాయిదా పడ్డాయి. ఇంకోవైపు "వీళ్ళు చర్చకి రాకుండా డ్రామాలు చేస్తున్నారు, కండీషన్లు పెట్టడం కరెక్ట్ కాదు" అని మంత్రి కిరణ్ రిజిజు గట్టిగా ఇచ్చేసిండు!

## జంతర్ మంతర్ ధర్నా రాజకీయం.. కిషన్ రెడ్డి మార్క్ కౌంటర్!


**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్ , జూలై 23:**
జంతర్ మంతర్‌తో పాటు వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న ఈ రచ్చ అంతా ఒట్టి పొలిటికల్ గేమే భాయ్ అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించిండు. గతంలో షాహీన్ బాగ్‌లా గందరగోళం సృష్టించిన నిరసనకారులే దీని వెనుక ఉన్నట్లు అనిపిస్తుంది అని అనుమానం వ్యక్తం చేసిండు.
నీట్ పేపర్ లీక్ చేసినోళ్లను ఆల్రెడీ అరెస్ట్ చేసి జైల్లో పెట్టినమని, స్టూడెంట్స్ ఫ్యూచర్ బిస్కెట్ కాకుండా మళ్లీ ఎగ్జామ్ పెట్టి 2024 కొత్త యాక్ట్ కూడా తీసుకొచ్చామని కిషన్ రెడ్డి గట్టిగా క్లారిటీ ఇచ్చిండు!



## రేవంత్ రెడ్డి సెటైర్ల ధమాకా.. కేటీఆర్ దావత్, హరీష్‌కి పంచ్ పక్కా..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్ , జూలై 23:** కేటీఆర్ బర్త్‌డే దావత్ ఇస్తే విష్ చేస్తా గానీ.. ఆయన ఇచ్చే దావత్ తింటే మనకే డౌట్ భాయ్ అని సీఎం రేవంత్ రెడ్డి కిర్రాక్ పంచ్‌లు వేసిండు. గ్లోబరీనా కేటీఆర్ బినామీనే అని, దాని తప్పిదాల వల్లే 27 మంది చనిపోయారని, అమరవీరుల స్తూపం దగ్గర కేటీఆర్ ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేసిండు. ఇక హరీష్ రావుపై ఫైర్ అవుతూ "ఆయన అంత గొప్పోడైతే మంత్రి పదవి నుండి ఎందుకు తీసేసిర్రు? అతి తెలివితో ఏం మాట్లాడినా నడవదు" అని గట్టిగా రిటర్న్ గిఫ్ట్ ఇచ్చేసిండు!





## రెడ్ సీలో హూతీల ధమాకా.. సౌదీ ఆయిల్ షిప్పులపై అటాక్ పక్కా..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 23:** మా దేశం మీద బ్యాన్ ఎత్తేసేదాకా మిమ్మల్ని వదిలేదే లేదు భాయ్ అని యెమెన్ హూతీలు ఎర్ర సముద్రంలో పోతున్న సౌదీ కి చెందిన ఎన్సేలియా లైలా ఆయిల్ షిప్పులపై గట్టిగా అటాక్ చేసిరి. నౌకల్లో మంటలు లేచినా ప్రాణనష్టం ఏమీ జరగలేదని సౌదీ క్లారిటీ ఇచ్చింది. అమెరికా, ఇరాన్ పంచాయితీ నడుస్తుంటే.. మధ్యలో ఈ దాడులతో వరల్డ్ ఆయిల్ సప్లై బిస్కెట్ అయ్యేలా ఉందని, బిజినెస్ సీన్ మొత్తం డేంజర్ జోన్‌కి వెళ్తుందని అందరూ పరేషాన్ అవుతున్నారు.

ట్రెండింగ్, క్రైం
ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

# దిస్ ఈజ్ రా అసలైన హీరో.. పెళ్లి పీటలపై లక్షల కట్నం కొట్టినా వద్దన్న పోరడు!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 23:** నెట్టింట్లో ఒక వీడియో మస్త్ వైరల్ అవుతోంది భాయ్.. పెళ్లి మండపంలో మామగారు సంప్రదాయం పేరుతో ప్లేట్ నిండా లక్షలాది రూపాయల నోట్ల కట్టలు పెట్టి అల్లుడి చేతిలో పెట్టబోయాడు. మన వరుడు మాత్రం జరా కూడా లేట్ చేయకుండా, ఎంతో రెస్పెక్ట్‌తో దండం పెట్టి "నాకా పైసలు వద్దన్నా" అని రిజెక్ట్ చేశాడు. మామగారి మనసు నామోషి అవ్వకుండా శగున్ కింద కేవలం ఒకట్రెండు నోట్లు మాత్రమే తీసుకుని, మిగిలిన క్యాష్ అంతా మామ చేతిలోనే పెట్టేశాడు. అల్లుడి నైజం, దిల్ చూసి ఆ తండ్రి కళ్లల్లో నీళ్లు తిరిగాయి.. మండపంలో ఉన్నోళ్లంతా చప్పట్లతో మారెమ్మ కొట్టారు. కట్నం పిచ్చోళ్ల మధ్యలో వీడేరా రియల్ హీరో అని నెటిజన్లు పోరడికి సలాం కొడుతున్నారు!







## సారా గుర్వాల్ .. సెక్సీ ఫోజులు

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 23:** పంజాబీ నటి, గాయని అయిప సారా గుర్వాల్ తన ఆకర్షణీయమైన అందం, అద్భుతమైన ఫ్యాషన్ సెన్స్‌కు ప్రసిద్ధి చెందారు. 2012లో మిస్ చండీగఢ్ కిరీటాన్ని గెలుచుకున్న ఈమె, పంజాబీ మ్యూజిక్ వీడియోలు, సినిమాల ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకుని ఇలా సెక్సీ ఫోజులతో ఆకట్టుకుంటుంది..



## అన్వేషి జైన్.. అందాల అరబోత!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 23:** అన్వేషి జైన్ అందం అభిమానులలో హీట్‌ను పెంచుతుంది. వయాలుపోతూ అందర్నీ ఆకర్షిస్తూ సెక్సీగా కనిపిస్తుంది.



## ప్రకృతి పావని ..వలపుల జాతర..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 23:** హాట్ హట్ ఫోజులతో కుర్రకారు గుండెల్లో సెగలు పుట్టిస్తోంది ప్రకృతి పావని. 1999లో న్యూఢిల్లీలో పుట్టి పెరిగిందీ ఈ బ్యూటీ తాజాగా పోస్ట్ చేసిన పిక్స్ వైరల్‌గా మరాయి.




## కిర్రాక్ నైట్‌లైఫ్..

### గోల్డ్ వోడ్కా వచ్చేసిందోచ్..!

### బాటిల్ షేక్ చేస్తే 24 క్యారెట్ల బంగారం దిల్‌ఖుష్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 23:** మద్యం ప్రేమికులకు లగ్జరీ నెక్స్ట్ లెవల్‌కి వెళ్ళిపోయింది భాయ్.. ఇండియాలోనే ఫస్ట్ టైం 24 క్యారెట్ల తినదగిన బంగారు రేకులతో 24ఖ తినదగిన బంగారం కొత్త వోడ్కా మార్కెట్‌లోకి వచ్చి నెట్టింట్లో రచ్చ లేపుతోంది.. బాటిల్‌ను కాస్త షేక్ చేసి లైట్ వెలుగులో చూస్తే... లోపల బంగారం రేకులు మెరుస్తూ తేలుతుంటాయి. చూస్తేనే పక్కా రాయల్ లుక్ వస్తోంది. "ఇది తాగితే ఒంటికి ఏమైనా అయితదా భాయ్?" అని డౌట్ వద్దు.. ఈ తినదగిన బంగారం బాడీకి ఎలాంటి హాని జరగదని నిపుణులు అంటున్నారు.

ఇన్‌స్టాగ్రామ్‌లో లైఫ్‌స్టైల్ క్రియేటర్లు, పార్టీ లవర్స్ ఈ వీడియోలు పెట్టి మరీ రచ్చ చేస్తున్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్‌లోని హై-ఎండ్ పబ్‌లు, పెద్ద పెద్ద మ్యారేజ్‌లలో ఈ డ్రింక్ ఒక రేంజ్ స్టేటస్ సింబల్ కాబోతోంది..

## జన నాయకుడు మూవీ రివ్యూ

### విజయ్ ఫ్యాన్స్‌కు ఫుల్ ట్రీట్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 23: విజయ్ హీరోగా, పూజా హెగ్డే, మమిత బైజు, బాబీ డియోల్, ప్రకాష్ రాజ్ కీలక పాత్రల్లో నటించిన 'జన నాయకుడు' సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. బాలకృష్ణ నటించిన లి'భగవంత్ కేసరి'లికి రీమేక్‌గా తెరకెక్కిన ఈ చిత్రంలో విజయ్‌కి రాజకీయ నేపథ్యంతో కూడిన ఎలివేషన్స్




ఆకట్టుకుంటాయి. యాక్షన్, ఎమోషన్, పొలిటికల్ డైలాగ్స్ ఫ్యాన్స్‌ను మెప్పిస్తాయి. అయితే కథనం అక్కడక్కడా నెమ్మదిగా సాగుతుంది. విజయ్, మమిత బైజు, బాబీ డియోల్ నటన ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందిరేటింగ్: 2.75/5.



## అందాల దోబూచులాట దిశా పటాని మెరుపులు

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 23:** బాలీవుడ్ భామ దిశా పటాని తాజాగా తన అందాలని దోబూచులాడిస్తూ ఇలా సోషల్ మీడియాలో ఫోటోలు షేర్ చేసింది.

## వీడు మగడ్రా బుజ్జీ..

### ఒకే పందిర్ల ముగ్గురు అక్కాచెల్లెళ్లతో పెళ్లి...!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 23:** అరె బాస్.. రీల్స్ చేస్తూ పరిచయమైన వికాస్ అనే తోపుగాడు ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహా జిల్లాలో ఏకంగా ముగ్గురు అక్కాచెల్లెళ్లను (సరోజ్, సావిత్రి, సంతోషి) ఒకేసారి లాక్ చేసి పెళ్లి పీటలు ఎక్కేశాడు ..విషయం ఏందంటే...

ఇంట్లోవాళ్లు వీళ్లకు విడివిడిగా పెళ్లి సంబంధాలు చూస్తుంటే, "మేము చిన్నప్పటి నుంచి కలిసి పెరిగాం, విడిపోలేం" అని డిసైడ్




అయ్యారు. అంతే.. రీల్స్ ఎడిట్ చేసే మన వికాస్ గాడిని పట్టుకుని చాముండా మాట గుడిలో జూలై 17న ముగ్గురికి వరసగా పాపిట సిందూరం పెట్టేసుకున్నారు.

ఈ వీడియో వైరల్ అయ్యాక జనాలు, హిందూ సంఘాలు "ఇదేందిరా భాయ్?" అని అరిస్తే... "అరేయ్, పూర్వకాలంలో దశరథ మహారాజు ముగ్గురిని చేసుకోలేదా? మేము మేజర్లం, మా ఇష్టం... మీకేంది నొప్పు?" అని ఈ అక్కాచెల్లెళ్లు రీల్ చేసి పక్కా క్లారిటీ ఇచ్చారు. పోలీసులు కూడా సీన్ చూసి "సరేరా బాస్, మీ ఇష్టం" అని లైట్ తీసుకున్నారు!

## 'వారణాసి' టైటిల్ నాదే.. ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఇచ్చేసాను..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 23:** రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు హీరోగా వారణాసి సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. పాన్ వరల్డ్ గా తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం ప్రేక్షకులు




ఎదురుచూస్తున్నారు. వచ్చే సంవత్సరం ఏప్రిల్ లో రిలీజ్ కానుంది వారణాసి. అయితే ఈ టైటిల్ పై ఓ వివాదం ఉంది. ఆల్రెడీ ఈ టైటిల్ ని వేరే వాళ్ళు రిజిస్టర్ చేయించారు. అయితే రాజమౌళి, నిర్మాత ఖూ నారాయణ, వాళ్ళ టీమ్ వారణాసి సినిమా రిజిస్టర్ చేసిన దర్శకుడు సుబ్బారెడ్డితో మాట్లాడారు. దీంతో అతను ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండానే ఆ టైటిల్ ని ఇచ్చేసారు. నేడు దర్శకుడు సుబ్బారెడ్డి నిర్మాత ఖూ నారాయణను కలిసి వారణాసి టైటిల్ రిజిస్ట్రేషన్ పేపర్ ని అందించారు.

ఈ సందరభంగా దర్శకుడు సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. 2023లో 'వారణాసి' టైటిల్‌ను నా బ్యానర్‌పై రిజిస్టర్ చేయించి దానికి సంబంధించిన ఆ కథపై పని మొదలుపెట్టాను. అదే టైటిల్ రాజమౌళి సినిమా కోసం అవసరమైందని తెలిసిన తర్వాత తెలుగు సినిమా గౌరవం దృష్ట్యా ఎలాంటి సందేహం లేకుండా ఇవ్వాలని నిర్ణయించుకున్నాను. నా అభిమాన హీరో మహేష్ బాబు, దర్శకుడు రాజమౌళి, నిర్మాత కేఎల్ నారాయణ కలిసి చేస్తున్న ఈ భారీ సినిమాకు టైటిల్ ఇవ్వడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

టైటిల్‌ను వ్యాపారంగా చూడలేదు అందుకే ఒక్క రూపాయి కూడా తీసుకోవాలనే ఆలోచన నాకు రాలేదు. టైటిల్ నాకు ఒక ఎమోషన్. దాన్ని అమ్మడానికి కాదు మంచి సినిమా కోసం ఇవ్వడానికి రెడీ అయ్యాను అని తెలిపారు.




## న్యూరో టెక్నాలజీతో మైండ్ రీడింగ్ కేక.. ఐసీఎఫ్‌ఏఎల్ లా స్కూల్‌లో సైన్స్ ధమాకా.!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 23:** ఐసీఎఫ్‌ఏఎల్ లా స్కూల్ "వాక్స్-పాపులీ" క్లబ్ ఆధ్వర్యంలో డా. సదానంద్ కర్వాలే పర్యవేక్షణలో ప్రొఫెసర్ డా. కాసిమ్ బలరాబే గెస్ట్ లెక్చర్ దంచిండు భాయ్.. ప్రొఫెసర్ డా. నారాయణరావు బట్టు మొక్క ఇచ్చి గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పగా, యాంకర్లు శిఖర్, గర్విత, ఖుషి గెస్ట్‌ని పరిచయం చేశారు. బ్రెయిన్ డేటా, న్యూరో టెక్నాలజీతో క్రిమినల్స్ మైండ్ ఎలా రీడ్ చేయొచ్చో చెబుతూ ప్రొఫెసర్ బలరాబే లాయర్ కాబోయే యంగ్‌స్టర్స్‌కి గట్టిగా క్లాస్ తీసుకుండు.

స్టూడెంట్స్ అడిగిన డౌట్లకు జవాబులిచ్చాక, డా. సదానంద్ కర్వాలే , డా. నారాయణరావు బట్టు కలిసి గెస్ట్‌కి జ్ఞాపిక ఇచ్చి థ్యాంక్స్ చెప్పి సీన్ క్లోజ్ చేసిన్రు.

ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396